TELANGANA CAPITAL సంపుటి 01 | సంచిక 04

# తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత

TELANGANA CAPITAL NEWS

www.telanganacapitalnews.com

కాంప్లిమెంటరీ కాపీ | నల్లగొండ, యాదాద్రి, సూర్యాపేట | శుక్రవారం 12 ఏప్రిల్ 2024 | పేజీలు 1



## పెయింట్ వేశారు.. సూచిక బోర్డులు మరిచారు

### నిద్రమత్తులో అధికారులు ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

### రోజులు గడుస్తున్నా కన్నెత్తిచూడని వైనం

(సూర్యాపేట, తెలంగాణ క్యాపిటల్ ప్రతినిధి)

జిల్లా కేంద్రంలో గల కొత్త బస్టాండ్ లో సూచిక బోర్డులు లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. వివిధ ప్రాంతాల నుండి ప్రయాణికులు వారి వారి పనుల నిమిత్తం రాకపోకలు కొనసాగిస్తూ ఉంటారు. కాగా కొత్త బస్టాండ్ ప్రాంతంలో పెయింట్ వేసే క్రమంలో సూచిక బోర్డులు కనుమరుగయ్యాయి. పెయింట్ పూర్తి చేసి రోజులు గడుస్తున్నా ఇంతవరకు సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో వివిధ ప్రాంతాల నుండి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఏ బస్సు ఏ ప్లాట్‌ఫారం వద్ద ఆగుతుందో తెలియని అయోమయం పరిస్థితి నెలకొందని ప్రయాణికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంత నిర్లక్ష్యానికి కారణం అవుతున్న అధికారులపై ప్రయాణికులు ప్రజలు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. తాత్కాలికంగానే సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఇప్పటికైనా అధికారులు మొద్దు నిద్ర విడాలని ప్రయాణికులు ప్రజలు అధికారులకు సలహాలు సూచనలు ఇస్తున్నారు. సూచిక బోర్డులు లేకపోవడంతో ఏ బస్సు ఎక్కడ ఆగుతుందో తెలియడం లేదని.. ప్రభుత్వం మహిళల కోసం ఉచిత బస్సు ఏర్పాటుచేసిన అధికారుల అలసత్వంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని మహిళా ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## జిల్లా అంతటా 24 గంటల నిఘా

### ఎస్పీ రాహుల్ హెగ్డే



**సూర్యాపేట, తెలంగాణ క్యాపిటల్:** పార్లమెంట్ ఎన్నికలు నిర్వహణలో బాగంగా జిల్లా వ్యాప్తంగా పటిష్ఠమైన తనిఖీలు నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే ఒక ప్రకటనలో తెలిపారు. అంతరాష్ట్ర సరిహద్దు వెంట నిఘా ఉంచామని సరిహద్దు వెంట, రామాపురం క్రాస్ రోడ్డు వద్ద, మట్టపల్లి బ్రిజ్జి వద్ద, దొండపాడు వద్ద, పులిచింతల ప్రాజెక్ట్ వద్ద, చింత్రియాల వద్ద, బగ్గమాదారం వద్ద అంతరాష్ట్ర ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి అక్రమ రవాణా అడ్డుకుంటున్నమ్మన్నారు. ఆంధ్రా రాష్ట్ర అధికారులతో సమన్వయంతో పని చేస్తున్నామని అలాగే అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ లకు అనుబంధంగా అంతర్ జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్ లు టేకుమట్ల వద్ద, బీమారం వద్ద. పాతతిరుమలగిరి వద్ద, వెలిషాల వద్ద, మామిల్లగుడెం వద్ద, శాంతినగర్ వద్ద చిల్లేపల్లి వద్ద, కుంటపల్లి వద్ద ఏర్పాటు చేశామన్నారు. పారామిలిటరీ సిబ్బంది, ఇతర శాఖలకు చెందిన స్థాయికి అధికారుల సహాయంతో జిల్లా అంతటా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నాటి నుండి గురువారం వరకు జిల్లా వ్యాప్తంగా కోటి 71 లక్ష నగదు, 7 లక్షల 75 వేల విలువ గల మద్యం, 20 వెల విలువగల గంజాయి, 1 కోటి 14 లక్షల విలువగల ఆభరణాలు, 86 లక్షల విలువగల ఇతర విలువైన ఎలక్ట్రానిక్, దస్తువులు, ఇతర వస్తువులు సీజ్ చేశాం అన్నారు. అలాగే ఎక్సైజ్ శాఖ అధ్వర్యంలో 75 లక్షల విలువగల మద్యం సీజ్ చేశారు.



## జ్యోతిరావు పూలే ఆశయాలను గౌరవిద్దాం

### జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు

**సూర్యాపేట, తెలంగాణ క్యాపిటల్ ప్రతినిధి:** మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను సాధిద్దామని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటరావు పిలుపునిచ్చారు. స్త్రీలు విద్యావంతులు కావాలని పాఠశాలలను పెట్టి విద్య నేర్పిన మహనీయుడని అన్నారు. గురువారం మహత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని ఎంజీ రోడ్ లో గల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కుల వ్యవస్థలో లోపాలను గుర్తించి ఆనాడే సామాజిక సమానత్వం సాధన కోసం జ్యోతిరావు పూలే ఎంతో కృషి చేశారని కొనియాడారు. మహిళలు చదువుతో కుటుంబం అభివృద్ధి చెందుతుందని ఆలోచించి జ్యోతిబాపూలే మహిళల చదువు కోసం స్వయంగా పాఠశాలలను ఏర్పాటు చేసి మహిళలకు చదువు నేర్పించాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ పిడి మధుసూదన్ రాజ, జడ్పీ సీఈవో వివి అప్పారావు, డిఎస్ఓ మోహన్ బాబు, ఎస్సీ అభివృద్ధి అధికారి లత, మైనార్టీ వెల్ఫేర్ అధికారి జగదీష్ రెడ్డి, జడ్పీ సీఈవో కిషన్ ,తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ జనరల్ సెక్రెటరీ దున్న శ్యామ్, కలెక్టరేట్ ఏవో మధుసూదన్ రెడ్డి ఆర్డిఓ వేణుమాధవ్, తాసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, డిఎల్పిఓ ఎస్తేర్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## మాదిగల ఓట్లు అడిగే హక్కు లేదు

### ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ

**సూర్యాపేట, తెలంగాణ క్యాపిటల్:** తెలంగాణలో ఎంపీ టికెట్ల కేటాయింపులో కాంగ్రెస్ పార్టీ మాదిగలను పూర్తిగా విస్మరించిందని ఎమ్మార్పిస్ వ్యస్థాపకులు మందకృష్ణ మాదిగ అన్నారు. గురువారం స్థానికంగా బాలాజీ గ్రాండ్లో విలేకరుల సమీవేశంలో మాట్లాడుతూ మూడు ఎంపీ స్థానాల్లో ఒకటి కూడా ఇవ్వకపోవడం కాంగ్రెస్కె దెబ్బ తాగులుతుంది అన్నారు. ఎంపీ స్థానాల్లో మూడు ఉంటే మాదిగలకు రెండు రావాలని అన్నారు. కంటోన్మెంట్ లో మాదిగకే రావాలన్నారు. ఆ స్థానాలలో మాదిగ అభ్యర్థులను ఎంపిక చేయాలని, తెలంగాణలో ఎస్సీలలో 75శాతం మాదిగలు ఉంటే మూడిట్లో రెండు మాదిగలకు ఇవ్వకపోవడం, కంటోన్మెంట్ తో కలిపి నాలుగు ఎస్సి రిజర్వుడు స్థానాల్లో మూడు మాల, ఊరికి ఒక్కరు కూడా లేని బైండ్లకు ఒక సీటు ఇవ్వడం మాదిగలకు మొండి చేసి చూపించారన్నారు. మూడు సీట్లు ఇవ్వకుంటే రాజకీయంగా బుద్ధి చెబుతామన్నారు. ఈ కార్యక్రమానికి ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చింత వినయ్ బాబు, ఎంఎస్పి జాతీయ నాయకులు చింతలపాటి చిన్న శ్రీరాములు, ఎర్ర వీరాస్వామి, ముల్కపల్లి రవి, బోడ శ్రీరాములు, కనుకుంట్ల వెంకన్న, బొజ్జ సైదులు, జిల్లా కార్యదర్శి బొడ్డు విజయ్, ఎమ్మార్పిఎస్ జిల్లా ప్రచార కార్యదర్శి మోలుగురి రాజు, ఎంఎస్పి జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.